**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11-07-2017.**

# మానభంగం మరియు కిడ్నాప్ కేసులో నిందితునికి జైలు మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2008వ సంవత్సరంలో **క్రైం.నెం.30/2008 సెక్షన్ 366(ఎ), 376 ఐ.పి.సి** కేసులో నిందితుడైన చాపల పూర్ణచంద్ర రావు అలియాస్ పోలయ్య (31 సం॥)కు ఈ రోజు అనగా ది.11.07.2017న 11వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునికి 10సం॥ జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.08.04.2008వ తేది ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉయ్యూరుకు చెందిన ఒక మైనర్ బాలికలను కిడ్నాప్ మరియు మానభంగం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉయ్యూరు టౌన్ పోలీసు వారు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినారు. ఈ కేసులో కంభంపాటి రవి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరుపున, సి.యమ్.ఎస్ పోలీసువారి సహకారంతో, 18 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 11వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టువారు, జడ్జి శ్రీ జి.వల్లభనాయుడు గారు ఈ రోజు అనగా ది.11.07.2017న నిందితునికి 10సం॥ జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

---xx---